



PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:33 ఎడిటర్: రాపోలు లింగస్వామి 03-10-2026 శనివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్..

### సెంట్రల్ కిచెన్లపై సీఎం రేవంత్ ఆదేశాలివే



హైదరాబాద్, అక్టోబర్ 2: తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రిని హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. నాగర్ కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటు కోసం ఈ సంస్థలు న్ ఎ్ా కా ం్ ం అందించనున్నాయి. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును సీఎం చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందజేశారు. అలాగే, వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని చెప్పారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని.. కాబట్టి అత్యంత జాగ్రత్త వహించాలని వెల్లడించారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని.. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభమవ్వాలని ఆదేశించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామిజీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలనే ఆలోచనతోనే ముందుకు

హైదరాబాద్: నగరానికి కావాల్సిన మెట్రోరైలు ప్రాజెక్టు కూడా ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ అన్నారని,ముఖ్యంగా ఈ నగరానికి కావాల్సింది తాగునీరు అని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రానికి కావాల్సిన తాగునీరు ఆనాటి ఇసిఐఎల్,డిఆర్ డిఒ ఇలాంటి ప్రభుత్వరంగ సంస్థలు అన్ని కాంగ్రెస్ తెచ్చినవేనని అన్నారు. హైదరాబాద్: చుట్టూ రింగురోడ్డు వేసింది కూడా కాంగ్రెస్సేనని,



ప్రభుత్వం చేసిన అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు తెలియాలని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ నలహాతో ప్రజాభవన్ లో మెట్రో-ఆర్టిసి కామన్ పాస్ ప్రారంభించామని,కామన్ పాస్ ను భట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన జాతిపిత మహాత్మ గాంధీజీ ఆలోచనలను అనుసరిస్తూ..సమాజ నిర్మాణానికి అంకితమవ్వుదామని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే రోడ్లు మొత్తం ఖాళీ అం ు ు ఎో తా య్ ు ని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని కొనియాడారు.రాష్ట్రానికి గత పదేళ్లు చుక్క నీరు అయినా బిఆర్ఎస్ తీసుకువచ్చిందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలనే ఆలోచనతోనే ముందుకు పోతుందని, గత ప్రభుత్వం ప్రచారాలు చేసుకుందే తప్పా..పనిచేయాలన్న ఆలోచన లేదని భట్టి విక్రమార్క విమర్శించారు. హెచ్ సియు, ట్రిపుల్ ఐటీ కూడా కాంగ్రెస్ తెచ్చిందేనని, బి ాఎా చ్ ఇ ఎ ల్, పనిచేయడమే తప్ప, ప్రచారం చేయలేదని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రచారం పైనే బతికాయని, జిహెచ్ఎమ్ సి రూ. 10.వేల కోట్ల బడ్జెట్ పెట్టిన ఘనత కాంగ్రెస్ ది అని ఇప్పటికే రూ. 5వేల కోట్ల పనులు నడుస్తున్నాయని, రూ. 52 వేల కోట్లతో సిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, హైదరాబాద్ లో పొల్యూషన్ కంట్రోల్ పై దృష్టి పెట్టామని,ఇవి వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, డిజిల్ ఆటోలను నిషేధించామని, హిల్ట్ పాలసీని సైతం తీసుకొచ్చామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుడి హల్‌చల్..

హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కడప వెళుతున్న ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు హల్‌చల్ సృష్టించాడు. విమానం టేకాఫ్ కోసం రన్‌వేపైకి వెళ్తున్న సమయంలో ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన క్యాబిన్ సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికుడి హల్‌చల్‌తో విమానంలో ఉన్న ఇతర ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం సదరు ప్రయాణికుడిని విమానం నుంచి దించి పోలీసులకు అప్పగించారు.ఘటనపై ఆర్జీఐ ఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ఎందుకు ప్రయత్నించాడనే విషయంపై విచారణ చేపట్టారు. అతడు మద్యం మత్తులో ఉన్నాడా?లేక ఇతర కారణాలతోఅలా చేశాడా?అనే కోణాల్లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు అసలు కారణం దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఎన్నికల కమిషన్ తీరు.. కంచే చేను మేసినట్టుంది

హైదరాబాద్: కంచే చేను మేసినట్టు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోం దని టీజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఈసీ అక్రమాల నేపథ్యంలో అవకతవకలతోజరుగుతున్న 'సర్'ప్రక్రి యను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాజ్యాంగం ఎన్నికల సంఘానికి స్వతంత్ర్య ప్రతిపత్తి కల్పించిందని.కానీ కమిషన్ మాత్రం అధికారంలోఉన్నవారు చెప్పినట్టు చేస్తోందని కోదండరాం ఆరోపించారు. ఈసీ.. సమావేశాలు నిర్వహించకుండా,రాజ్యాంగ విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఇలా చేస్తే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయన్నారు.ఓటు హక్కు ద్వారానే పౌరుల హక్కులను కాపాడగలమని.అటువంటి ఓటుహక్కు ను ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా తొలగిస్తోందని విమర్శించారు. అవకతవకలతో జరుగుతున్న 'సర్' ప్రక్రియను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో పని విధానం ఉండాలన్నారు.

## జాతిపిత గాంధీజీకి ఘన నివాళులు



జ్యోతి ప్రభంజనం,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,.. అక్టోబర్ -02:యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరంటోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాట నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు,స్థానిక ప్రజలు పాల్గొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

## గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీజీ 157వ జయంతి వేడుకలు



జ్యోతి ప్రభంజనం,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,.. అక్టోబర్ -02:సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ 157వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఉప సర్పంచ్ వల్లె మల్లారెడ్డి పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ వార్డు సభ్యులు పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కర్ చారి,సభావత్ రఘునాయక్, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, నీళ్ల అనిత శంకర్,చిలువేరు రమాదేవి శంకర్, బల్గూరి శివ సాగర్, పట్నం బాలకృష్ణ గౌడ్, ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, పద్మశాలి సహకారం సంఘం చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్,రిపోర్టర్ సంగిశెట్టి ధనుంజయ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి యాదవ్, అంగన్ వాడి టీచర్లు, ఆశ వర్కర్లు,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ యువజన కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, కారోబార్ పున్నసీ యాదగిరి, కాంగ్రెస్ యువజన నాయకులు భానోతు కిరణ్ నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రదానోత్సవానికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,అక్టోబర్ 02:ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 7న సినీ గాన విభావరి, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, కళాకారులు, కవులు, గాయనీ గాయకులను ఎంపిక చేసి అవార్డులు, రివార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ ఇందిరా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఫ్రెండ్షిప్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లియోనార్డ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తదితర సంస్థల అవార్డులకు సంబంధించి కార్యక్రమాన్నిఅలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియం, శ్రీముఖ్ కాంప్లెక్స్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అవార్డులకు ఆసక్తి ఉన్నవారు తమ ఇంటి పేరు, పేరు, పూర్తి చిరునామా, అనుభవ వివరాలతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను పంపించాలని నిర్వాహకులు సూచించారు. వివరాలను 94948 61669 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని తెలిపారు.

ALURI CULTURAL & SOCIAL ORGANISATION TELANGANA

# సంపాదకీయం

## అభిశంసనకు సరిపడే దుర్వినియోగం!

అభిశంసనకు అర్హుడు అయ్యేందుకు ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానాధికారి ఇంకెంత అనుచితంగా వ్యవహరించాలి? ఈ ఏడాది తొలినాళ్లలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని సమర్థిస్తూ ఆరు నెలల క్రితం ఇదే కాలమ్ ('సీఈసీ అభిశంసన అవివేకమా?' మార్చి 19)లో నేను అడిగిన ప్రశ్న అది.నేను పొరపడ్డాను. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరు తెన్నులపై ప్రధాన ఎన్నికలకమిషనర్ జ్ఞానేశ్ కుమార్,ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాల గురించి'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇటీవల ప్రచురించిన ఒక పరిశోధనాత్మక కథనాన్ని చదివితే మీరూ,నేనూ ఊహించిన దానికంటే ఎక్కువగా వారు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడగలరని, పాల్పడ్డారని విశదమవుతుంది. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈసీఐ సెప్టెంబర్26నస్వయంగా విడుదలచేసిన పత్రికాప్రకటన (ప్రెస్‌నోట్) వాటిని పూర్తిగా తొలగిస్తుంది.ఈ ఈసీఐ ప్రెస్‌నోట్ అర్థం ఎన్నికల కమిషనర్లు తాము చేసిన తప్పులను స్వయంగా ఒప్పుకోవడమే. సీఈసీ జ్ఞానేశ్‌ను అభిశంసించేందుకు ఆ ప్రెస్‌నోట్‌లో చట్టపరమైన ఆధారాలు ఉన్నాయి.ఆ నోట్‌ను ఆమోదించిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లను తొలగించేందుకు కూడా దానిలో చట్టపరమైన ఆధారాలు బలంగా ఉన్నాయి.ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ అధికరణ 324(5)ప్రకారం, సుప్రీం కోర్టు న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించేం దుకు అనుసరించే పద్ధతినే సీఈసీని పదవి నుంచి తొలగించే సందర్భంలో పాటించాలి.అధికరణ 124(4) ప్రకారం 'దుష్ప్రవ ర్తన, అసమర్థత' అనే కారణాలు కాకుండా మరే కారణంతోనూ సీఈసీని తొలగించడానికి వీలు లేదు. సీఈసీ అభిశంసనకు 'నేరపూరిత స్వభావాన్ని' నిరూపించాల్సిన అవసరం లేదు. అయితే దుష్ప్రవర్తన, అసమర్థత అనేవి సాధారణ పొరపాటుకు, సదుద్దేశంతో పాల్పడిన తప్పుకు వర్తించవు. మరింత స్పష్టంగా చెప్పాలంటే సీఈసీ లాంటి అత్యున్నత పదవికి సంబంధించిన ప్రాథమిక బాధ్యతలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ తీవ్ర అక్రమాలకు పాల్పడిన సందర్భాలలో మాత్రమే అభిశంసన ప్రక్రియ చేపట్టాలి.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పూర్తి బాధ్యత వహించాలని, ఇందుకు ఆ రాజ్యాంగ సంస్థ అధికారంలో ఉన్నవారి ప్రభావాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్రంగా పనిచేయాలని అనూప్‌బరన్‌వాల్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బెంగళూరు న్యాయ ప్రవర్తనా నియమాలను కూడా మనంపరిగణనలోకి తీసుకోవల్సిన అవసరమున్నది.అవి:స్వతంత్రత, నిష్పాక్షికత, నిజాయితీ, సముచిత ప్రవర్తన, సామర్థ్యం, శ్రద్ధ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఈ సుగుణాలు ఉన్నాయని ఎవరైనా అనగలరా? ఘోర పక్షపాతం, అనౌచిత్యం, మూకుమ్మడిగా ఓట్ల తొలగింపునకు అధికారాల దుర్వినియోగం ప్రాతిపదికన సీఈసీ అభిశంసన న్యాయబద్ధమేనని గతంలో నేను గట్టిగా వాదించాను.ఇప్పుడు సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు వ్యతిరేకంగా వాదించేందుకు వారు ఉద్దేశపూర్వకంగా పాల్పడిన మరిన్ని చట్ట ఉల్లంఘనలను మనం ప్రస్తావించవచ్చు. ఈసీఐ పత్రికా ప్రకటన మొదటి పేరాలోని 6వ అంశం ఇలా ఉంది: 'ఎన్నికల సంఘం ఇకపై తన సమస్త సమావేశాలకు ముందే సంబంధిత అధికారులు అందరికీ సమావేశ అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేస్తుంది.సమావేశంలో చర్చల,నిర్ణయాల వివరాలను నమోదు చేసి వాటిని అధికారికంగా విడుదల చేస్తుంది.' విస్మయం కలిగించే విషయమిది. ఎందుకని? గత ఏడాది కాలంగా ఎన్నికల సంఘం సమావేశాలకు సంబంధించి ఎప్పుడూ ఎలాంటి అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేయడం గానీ, సమావేశంలో చర్చల, నిర్ణయాల నివేదికను అందించడంగానీ జరగనే లేదన్నది ఈ ఏడాది ఏప్రిల్ 16న ఎన్నికల కమిషనర్ వివేక్ జోషీ లేవనెత్తిన అభ్యంతరాలలో ఒకటి అని ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించిన నేపథ్యంలో పై ఉద్ఘాటనను ఎలా అర్థం చేసుకోవాలి? ఇప్పటిదాకా విధుల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా జరగలేదని ఈసీఐ స్వయంగా ఒప్పుకున్నదని మనం భావించక తప్పదు. రాజ్యాంగబద్ధ సంస్థ వ్యవహరణ తీరు ఇలా ఉండడం సమంజసమేనా?సరే, ఆయా సమావేశాలలో చర్చల వివరాలను అధికారికంగా వెల్లడిస్తే తప్ప, ఎన్నికల సంఘం తీసుకున్న కీలక నిర్ణయాలకు,మరీ ముఖ్యంగా సర్‌కు సంబంధించిన వాటికి న్యాయబద్ధమైన ఆధారాలు లేవని మనం విశ్వసించక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈసీఐ చట్టవిరుద్ధంగా వ్యవహరించింది. 'ఏకగ్రీవం'గా నిర్ణయం తీసుకుని,జారీ చేశామని ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ ఇప్పుడు 'ముక్తకంఠం'తో చెబుతున్న సర్ సంబంధిత మూడు ఉత్తర్వులు చట్ట విరుద్ధమైనవే అవుతాయి. ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ అప్పుడైనా,ఇప్పుడైనా ఆ ఉత్తర్వులతో ఏకీభవిస్తున్నారా లేదా అన్నది ఇక్కడ ప్రశ్నకాదు.ఆ ఉత్తర్వులను ప్రకటించి, అమలుపరచడానికి ముందే, వాటికి సంబంధించిన నిర్ణయాన్ని ముగ్గురూ కలిసికట్టుగా ప్రతిపాదించి,చర్చించి,అంగీకరించి నమోదు చేశారా అన్నదే అసలు ప్రశ్న.ఇలా జరిగినట్టు ఆధారాలు లేనందున ఎన్నికల సంఘం రాజ్యాంగ విహితంగా వ్యవహరించలేదని మనం భావించక తప్పదు. ఒక అత్యున్నత రాజ్యాంగ సంస్థ చట్టబద్ధ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం గర్హనీయం కాదా?ఈసీఐ పత్రికా ప్రకటన ఫామ్ 6లో చేసిన మార్పుల గురించి ప్రస్తావించింది. కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫామ్ 6లో ఎలాంటి ప్రాథమిక మార్పులు చేయలేదని ఈసీఐ పేర్కొంది.

# మనశాంతి సమాధానం

ప్రపంచంలోని ప్రతి ప్రశ్నకు గూగుల్ సమాధానం చెబుతుంది,
తెలియని దారులకైనా ఒక చిరునామా చూపిస్తుంది.



చరిత్రను తెరిచి గతాన్ని మన ముందుంచుతుంది,
భవిష్యత్తును అడిగితే అంచనాలనే అందిస్తుంది.
ఒక్క క్షణంలో వేల ప్రశ్నలకు జవాబులు దొరుకుతాయి,
కానీ మనసులోని మౌనానికి మాత్రం మాటలు దొరకవు.
ఎంత వెతికినా బయట ప్రపంచం చూపించేది సమాచారమే,
మనశాంతి మాత్రం మన అంతరంగంలో దాగిన నిధి.
మనసు ఎందుకు కలత చెందుతుందో మనమే తెలుసుకోవాలి,
ఏ బాధ మనల్ని లోపల నుంచి కాలుస్తుందో మనమే చూడాలి.
ఇతరుల తప్పుల్లో సమాధానాలు వెతికితే శాంతి రాదు,
మనలోని అహంకారాన్ని చూసినప్పుడే మార్గం కనిపిస్తుంది.
ప్రపంచాన్ని మార్చాలని పరుగెత్తే ముందు,
మన ఆలోచనలను మార్చుకోవడం నేర్చుకోవాలి.
అనవసరమైన ఆశలకు తలుపులు మూసినప్పుడు,
అవసరమైన ప్రశాంతత మన గుండెలోకి వస్తుంది.
పోలికల సంకెళ్లను తెంచుకున్న క్షణమే స్వేచ్ఛ పుడుతుంది,
గతపు గాయాలను విడిచిన క్షణమే నిద్ర ప్రశాంతమవుతుంది.
రేపటి భయాలను ఈరోజు భుజాలపై మోసుకోకు,
రాని తుఫాన్లకు ముందే నీలో తుఫాను రేపకు.
నీ విలువను ఇతరుల మాటలతో కొలవకు,
నీ మనసుకు నీవే అద్దమై నిలబడాలి.
ప్రపంచం నీ గురించి ఏమనుకుంటుందో నీ చేతుల్లో లేదు,
నీ మనసు ప్రపంచాన్ని ఎలా చూస్తుందో మాత్రం నీ చేతుల్లోనే ఉంది.
గూగుల్ వేల మార్గాలను చూపించగలదు,
కానీ నీకు సరైన దారిని ఎంచేది నీ అంతరాత్మే.
బయట వెతికే సమాధానాలు జ్ఞానాన్ని ఇస్తాయి,
లోపల వెతికే సమాధానం మాత్రం జీవించడాన్ని నేర్పుతుంది.
అందుకే శాంతి కోసం ప్రపంచాన్ని వెతకకు,
నీ నిశ్శబ్దంలోకి నీవు తిరిగి వెళ్లి చూడు
నీవు వెతుకుతున్న మనశాంతి ఎప్పటినుంచో నీలోనే ఉంది.
రచన : ఆర్.కె.రెడ్డిగోగులపల్లి, నెల్లూరు జిల్లా.

# తెలంగాణ జైళ్లలో ఘనంగా గాంధీ జయంతి

### ఖైదీల సంక్షేమం, పునరావాసానికి ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, అక్టోబర్ 02: మహాత్మా




గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జైళ్లలో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖైదీలలో పరివర్తన తీసుకురావడం, పునరావాసం కల్పించడం, సామాజికంగా తిరిగి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా చేయడమే లక్ష్యంగా తెలంగాణ జైళ్లు, దిద్దుబాటు సేవల శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు.హైదరాబాద్ కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా,ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఐఏఎస్, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్ర నాయక్, హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి ఏ. శ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ సైతం జైలు జీవితాన్ని అనుభవించారని గుర్తుచేశారు. ఆయన జీవితం సంస్కరణ,మానవ గౌరవం,క్రమశిక్షణకు ఆదర్శమని పేర్కొన్నారు.నేరాన్ని ద్వేషించాలి.. నేరస్థుడిని కాదు అనే గాంధీజీ సందేశాన్ని ప్రస్తావిస్తూ, ఖైదీలు తమ తప్పులను తెలుసుకుని, తమను తాము మార్చుకుని బాధ్యతాయుత పౌరులుగా సమాజంలోకి తిరిగి వెళ్లేందుకు జైళ్ల శాఖ అనేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.మహిళా ఖైదీలకు ప్రత్యేక సైకోథెరపీ సెషన్లుప్రత్యేక మహిళా కారాగారంలోని ఖైదీల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సును మెరుగుపరిచేందుకు సైకోథెరపీ సెషన్లు ప్రారంభించనున్నట్లు డీజీ వెల్లడించారు.ఖైదీలలో సానుకూల మార్పు తీసుకురావడంతో పాటు,వారి పునరావాసానికి ఉద్దేశించిన సెకండ్ రిహెచ్ఏఐ కార్యక్రమం గురించి వివరించారు.కౌన్సెలింగ్‌తో ఖైదీల్లో పరివర్తనజైళ్ల శాఖ ఆధ్వర్యంలోని నివృత్తి డీ-అడిక్షన్ కేంద్రాల్లో కౌన్సెలింగ్ ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పులను ఇద్దరు ఖైదీలు వివరించారు. గతంలో మాదకద్రవ్యాల విక్రయాల్లో పాల్గొన్న ఓ ఖైదీ,కౌన్సెలింగ్ అనంతరం తన తప్పును,కుటుంబం పడుతున్న బాధను గుర్తించానని తెలిపారు. విడుదలైన తర్వాత మళ్లీ అలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు.మరో ఖైదీ గతంలో పలుమార్లు దొంగతనాలకు పాల్పడి జైలుకు వచ్చేవాడినని, తల్లి మాట వినకుండా నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. నివృత్తి కేంద్రంలో కౌన్సెలింగ్ పొందిన తర్వాత తన తప్పులను గుర్తించి, తల్లితో మాట్లాడి మారినట్లు ఆమెకు నిరూపించే వరకు బెయిల్ తీసుకోవద్దని నిర్ణయించుకున్నట్లు వివరించారు. విడుదల అనంతరం బాధ్యతాయుతమైన జీవితాన్ని గడుపుతానని పేర్కొన్నారు.ఖైదీలకు బహుమతులు.. అంబులెన్స్ ప్రారంభంతెలంగాణ జైళ్లలో అమలు చేస్తున్న ఖైదీల సంక్షేమం, పునరావాసం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అభినందించారు. ఈ సందర్భంగా ఖైదీలకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు డీజీ, ఇతర అతిథులు బహుమతులు అందజేశారు. మహిళా ఖైదీలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.వీవీఎస్ కేంద్రమ్ వెల్ఫేర్ ట్రస్ట్ అందించిన నూతన అంబులెన్స్‌ను ప్రత్యేక మహిళా కారాగారంలో డీజీ సౌమ్య మిశ్రా జెండాఊపి ప్రారంభించారు.ఈ అంబులెన్స్ ద్వారా మహిళా ఖైదీలకు అత్యవసర వైద్య సేవలుమరింత మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఐజీ ప్రిజన్స్ ఎన్. మురళీ బాబు, డీఐజీ డాక్టర్ డి. శ్రీనివాస్, ఎస్పీ జైల్స్ శివకుమార్ గౌడ్,టి. వెంకట లక్ష్మి శ్రీనాథ్, డీఎస్ జైల్స్ శశికాంత్, విజయ్ కుమార్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.




# పతనం

కారుకు బ్రేకులు లేకపోతే
వేగమే దాని శత్రువవుతుంది,
జీవితానికి సంస్కారం లేకపోతే



ఎదుగుదలే పతనానికి బాటవుతుంది.
కొండ శిఖరాన్ని చేరిన మేఘం
తన ఎత్తును చూసి గర్విస్తే,
గాలికి తాను ఋణపడి ఉన్నానని
మరిచిన క్షణమే చెల్లాచెదురవుతుంది.
వృక్షం ఎంత ఎత్తుకు ఎదిగినా
వేర్లను విడిచిపెడితే నిలవదు,
మనిషి ఎంత పైకి ఎదిగినా
వినయాన్ని విడిచిపెడితే నిలబడడు.
మాటకు మర్యాదే అంచు,
అధికారానికి సంస్కారమే కంచె,
అహంకారానికి హద్దు లేకపోతే
అదే మనిషి చుట్టూ గోడలవుతుంది.
నదికి గట్టు ఉన్నంతకాలం
దాని ప్రవాహం జీవనమవుతుంది,
గట్టు తెగిన క్షణంలో
అదే ప్రవాహం విధ్వంసమవుతుంది.
అలాగే మనిషి కోరికలకు
వివేకం అనే గట్టు కావాలి,
ఎదుగుదలకు వినయం అనే బ్రేక్ కావాలి,
లేకపోతే పతనం తప్పదు.
పతనం ఒక్కరోజులో రాదు
ముందుగా సంస్కారం జారిపోతుంది,
తర్వాత మర్యాద మసకబారుతుంది,
చివరికి మనిషి తన నీడకే దూరమవుతాడు.
రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

## గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

నెల్లూరు, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, అక్టోబర్ 02:గాంధీజీ ఆశయాలను కొనసాగుంచాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి



ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు లోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ నందు గాంధీ జయంతి సందర్భంగా ప్రముఖులకు మహాత్మ గాంధీ శాంతి పురస్కార గ్రహీతలు అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, దొడ్డోజు విజయ నిర్మల, డాక్టర్ ఏ.వి.యస్.శ్రీధర్ కుమార్, నాగారెడ్డి విజయ నిర్మల లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రవి ప్రసాద్, డాక్టర్ ఎమ్.చంద్ర మోహన్ రెడ్డి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, ఉపాధ్యక్షులు రవి గోగులపల్లి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లి కనకమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**– శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అల్లి కనకమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన అల్లి కనకమ్మ ఇంటికి శుక్రవారం ఎమ్మెల్యే వెళ్లి కనకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అపరబాలు అల్లి శంకర్, ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, కుటుంబ సభ్యులు అల్లిమల్లయ్య, అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లి పవన్, అల్లి ప్రశాంత్ ఇంకా స్థానిక నాయకులు మద్దెల వెంకటయ్య, ఉల్లోజు వెంకట్, అంబేద్కర్ సంఘ నాయకులు పి.సురేందర్, రాజేశ్వరరావు, ఇంకా బంధుమిత్రులు పాల్గొన్నారు.అల్లి కనకమ్మ మృతికి కోనేరు చిన్ని నివాళులు.. అల్లి కనకమ్మ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) సంతాపాన్ని తెలియజేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలోకోనేరు సత్యనారాయణ(చిన్ని)తో పాటు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అపరబాలు అల్లి శంకర్, కొత్తగూడెం కార్పొరేటర్లు రావి రాంబాబు, హరిహరన్,దళిత నాయకులు సబ్బారపు మధుసూదన్ (చిన్ని), ప్రముఖ కళాకారులు సంగీత దర్శకులు మారపాక





కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, అంబేద్కర్ సంఘ నాయకులు పి.సురేందర్, రాజేశ్వర రావు, మద్దెల వెంకటయ్య, ప్రముఖ అంబేద్కర్ వాది ఊళ్లోజు వెంకట్, పోగుల కోటేశ్వరరావు, కుటుంబ సభ్యులు అల్లిమల్లయ్య, అల్లి హనుమంతు, అల్లి రాఘవులు, అల్లిపవన్ అల్లి ప్రశాంత్, ఇంకా బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటమే గాంధీజీ ఆశయ సాధన

**పురాణ పూల్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ' సీటు ' నేత పద్మాల నాగేశ్వర్**

పురాణాపుల్, జ్యోతి ప్రభంజనం, అక్టోబర్ 02:అంటరానితనానికి,కులవివక్షకు వ్యతిరేకంగా ,పోరాడిన మహా నేత మహాత్మా గాంధీ అని ,ఆయన ఆశయ సాధనకు కృషిచెద్దామని పిలుపునిచ్చారు కార్మిక( సీ ఐ టీ యూ) నేత పద్మాల నాగేశ్వర్. నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పురాణాపూల్ లోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ప్రజలమధ్య ఉన్న సామాజిక వివక్ష ,అంటరానితనం నిచ్చెన మెట్ల లాంటి కుల అసమానతలు పోవాలని, ఏ కులం లో పుట్టారు? అనేదాన్ని బట్టి కాకుండా అందరిని గౌరవించడం నేర్చుకోవాలని కోరుకున్న మహనీయుడు ఏం.కే.గాంధీజీ అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలైనప్పటికి మనుధర్మ సిద్ధాంతం పాటించేవారు ఇంకా కులవివక్షను పాటిస్తున్నారని,గాంధీ జయంతి సందర్భంగా నైనా అలాంటి వారు పునరాలోచించుకొని సామాజిక వివక్షను విడనాడుతామని ప్రతిజ్ఞ చేయాలని ఆయన సూచించారు. హంగు అర్భాటలు లేకుండా సామాన్య జీవితం గడపటం ఎలాగో ? గాంధీజీ ఆచరించి చూపారని పేర్కొన్నారు.



# గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

**ఘన నివాళులు అర్పించిన హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



ఎల్ బీ నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, అక్టోబర్ 02:భారతీయ జనతా పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినకార్యక్రమంలో కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి గారు దేశానికి అందించిన సేవలు,ఆయన చూపిన నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణ, దేశభక్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. “జై జవాన్ ? జై కిసాన్” అనే నినాదంతో సైనికులు, రైతుల ప్రాధాన్యతను దేశానికి చాటిచెప్పిన మహనీయుడు శాస్త్రి గారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హై కోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మధు సుధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన నర్సింహా, నాయకులు జంజ్య నాయక్, వస్పరి వెంకటేష్, బాలు నాయక్, ఉగాది బాలు,అరుణ్,ఎర్ర శ్రీను, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోర్పోల్ రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,అక్టోబర్ 02, మహేశ్వరం కందుకూరు మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోర్పోల్ రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా జనరల్ సెక్రటరీ అందుగల ప్రభావతి పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, ప్రజాస్వామ్య మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, కందుకూరు మండల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గాదె కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అందుగల శ్యామ్‌గరేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నాగోల్‌లో శుభప్రదం షాపింగ్ మాల్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటి అషు రెడ్డి**

జ్యోతి ప్రభంజనం, నాగోల్,ప్రతినిధి, అక్టోబర్ 02:శుభప్రదం షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ఎగ్జిబిషన్ సేల్ నాగోల్ బండ్లగూడలోని పీఎంఆర్ గార్డెన్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటి అషు రెడ్డి హాజరై నిర్వాహకులతో కలిసి ఎగ్జిబిషన్ సేల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అషు రెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో అతి తక్కువ ధరలకే వివిధ రకాల వస్త్రాలు, ఆకర్షణీయమైన కలెక్షన్లు అందుబాటులో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి కలెక్షన్లు తనకు ఎంతో నచ్చాయని తెలిపారు. వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్న వివిధ రకాల కలెక్షన్లను కొనుగోలుదారులు సందర్శించి తమకు నచ్చిన వస్తువులను ఎంపిక చేసుకోవచ్చని, దసరా పండుగ సందర్భంగా కుటుంబ సామెతంగా వచ్చి తమ కీ నచ్చిన దుస్తులను కొనుక్కోవచ్చని నిర్వాహకులు తెలిపారు.







# పొన్నలూరులో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన నేత కనపర్తి మనోజ్ కుమార్**

జ్యోతి ప్రభంజనం,ప్రకాశం జిల్లా ప్రతినిధి,: ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్తకనపర్తి మనోజ్ కుమార్‌గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మాగాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గాంధీజీ చూపిన శాంతి మార్గం, క్రమశిక్షణ,సత్యం,అహింస ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పొన్నలూరు మండల మాజీ ఉపాధ్యక్షులు కర్ణ తిరుమలరెడ్డి, పత్తిపాటి మాధవరావు, మిడసల అనిల్, కాకాని ఆంజనేయులు, గెరికే మహేష్, మహేంద్ర, డేవిడ్, కోటయ్య తదితర మండల నాయకులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.



# ప్రజా నాయకుడిగా సాబీర్ పాషా సేవలు ప్రశంసనీయం

**– ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ – పాషాకు జన్మదిన శుభాకాంక్షలు సన్మానం**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజా నాయకుడిగా సాబీర్ పాషా గుర్తింపు పొంది సేవలందించడం ప్రశంసనీయమని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ప్రజా నాయకుడు సాబీర్ పాషా జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం పాషా గృహానికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పాషావిద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసినట్లుగా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు పాషా తోడుగా నిలుస్తూ నిరంతర సహకారం అందిస్తూ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సాబీర్ పాషా, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు



కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ప్రముఖ కళాకారులు ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, సినీ నటులు తాండూర్ ధనరాజ్, అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు పి.సురేందర్, రాజేశ్వరరావు, యాకూబ్ తదితరులు ఉన్నారు.

# సైదాబాద్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ 20వ షోరూమ్ ప్రారంభం

**నటి నిధి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**
**దసరా పండుగ వేళ వస్త్రప్రియులకు సరికొత్త షాపింగ్ అనుభూతి**




హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,అక్టోబర్ 2: వస్త్రప్రియులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించేందుకు ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్.ఎస్. బ్రదర్స్ మరో ముందడుగు వేసింది. హైదరాబాద్‌లోని సైదాబాద్, సంతోష్‌నగర్ సర్కిల్‌లో సంస్థ 20వ మెగా షోరూమ్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ సినీనటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, వస్త్రప్రియులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ విశ్వసనీయత,సంప్రదాయ విలువలు,అధునాతన ఫ్యాషన్లకు ఆర్.ఎస్.బ్రదర్స్ ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. అన్ని వర్గాల వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న రకాల వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా వస్త్ర వ్యాపార రంగంలో విశేష ఆదరణ పొందుతున్న ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థను పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాదరావు, స్వర్గీయ పి. సత్యనారాయణ స్థాపించారు. వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించుకుంటూ అంచెలంచెలుగా విస్తరిస్తున్న ఈ సంస్థ తాజాగా 20వ షోరూమ్‌ను ప్రారంభించింది. వినియోగదారుల ఆదరణతోనే 20వ షోరూమ్: పి. వెంకటేశ్వర్లుఆర్.ఎస్. బ్రదర్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారుల ఆదరాభిమానాలు, ఆశీస్సులతో 20వ షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సైదాబాద్, పరిసర ప్రాంతాల ప్రజల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన, వైవిధ్యభరితమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినూత్న షాపింగ్ అనుభూతి: ఎస్. రాజమౌళిసంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన నూతన మెగా షోరూమ్ వినియోగదారులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వయసుల వారికి నచ్చే విభిన్న డిజైన్లు, అధునాతన ఫ్యాషన్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రాంతీయ ప్రజలకు మరింత చేరువగా: టి. ప్రసాదరావుసంస్థ వ్యవస్థాపకులు, హోల్‌టైమ్ డైరెక్టర్ టి. ప్రసాదరావు మాట్లాడుతూ సైదాబాద్ ప్రాంత ప్రజల అభిరుచులు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంతోష్‌నగర్ సర్కిల్‌లో నూతన మెగా షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని కుటుంబాలన్నీ తమ సంస్థ అందించే సేవలను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగకు ప్రత్యేక వస్త్ర కలెక్షన్లుదసరా నవరాత్రులను పురస్కరించుకుని మహిళలు, పురుషులు, చిన్నారుల కోసం ప్రత్యేక వస్త్ర కలెక్షన్లను అందుబాటులో ఉంచారు. మహిళల కోసం కంచి పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, వివాహ వేడుకలకు అనువైన సంప్రదాయ వస్త్రాలు,



మాస్టర్ వీవర్స్ రూపొందించిన ప్రత్యేక చీరలను సిద్ధం చేశారు. పురుషుల కోసం డిజైనర్ కుర్తాలు, సంప్రదాయ దుస్తులు, ఫార్మల్ సూట్లు, అధునాతన కాజువల్ దుస్తులను అందుబాటులోకి తీసుకొచ్చారు. చిన్నారుల కోసం ఆకర్షణీయమైన రంగులు, ఆధునిక డిజైన్లతో కూడిన ఫెస్టివల్ దుస్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దసరా పండుగతో పాటు ఆశ్వయుజ మాసంలో జరిగే వివాహ వేడుకలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలను ఒకే చోట కొనుగోలు చేసేలా నూతన షోరూమ్‌ను తీర్చిదిద్దారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను సైతం అందిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు వెల్లడించారు. సైదాబాద్, సంతోష్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహాత్ముడు మళ్లీ రావాలి

**– కార్పొరేటర్ మునిగడప పద్మ వెంకటేశ్వర్లు**
**– ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): మహాత్ముడు మళ్లీ పుట్టి రావాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని రామవరం హై స్కూల్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి మునిగడప పద్మ దంపతులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలపై చిన్న పిల్లలపై అత్యాచారాలు జరుగుతున్న ఏమీ చేయలేని దుస్థితిలో చట్టాలు, ప్రభుత్వాలు ఉన్నాయని అందుకే ఓ మహాత్మ మళ్ళీ మీరు రావాలి ఈ సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపించాలని మునిగడప పద్మ వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయులకు, రక్షక భటులకు ఆయన చేతి ఊత కర్రను అందించి గాడి తప్పిన సమాజాన్ని సరైన గమ్యంలో నడిచేలా చూడాలని మునిగడప పద్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పుస్తక జ్ఞాన సంపదను మరిచి చరవాణి మోజులో యువత పెడమార్గంలో ప్రయాణిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హానికర మత్తుపదార్థాల తయారీకి అనుమతిస్తూ ప్రభుత్వాలే ప్రోత్సహించి ప్రజా వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్నారని అన్నారు. పైకి మాత్రం మత్తు పదార్థాలు హానికరం అంటూ ప్రచారానికే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే మద్యపానాన్ని మత్తు పదార్థాల తయారీని ఆపే చట్టాలు తేవాలని ఆమె ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అప్పుడే మనం మహాత్ముడికి ఘనమైన నివాళులు ఇచ్చినట్లు అవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్



ఫ్లోర్ లీడర్, న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, గుంజా వెంకన్న, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత హరితహారం

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):స్వచ్ఛ భారత్ – వీక్షిత్ భారత్ ఐటిసి మిషన్ సునెహ్రా కల్(ఎం ఎస్ కె), సారపాక గ్రామ పంచాయతీ సహకారంతో "స్వచ్ఛ్ భారత్ – వీక్షిత్ భారత్'' స్ఫూర్తిని బలోపేతం చేస్తూ గాంధీ జయంతి సందర్భంగా సత్య సాయి నగర్ పరిధిలో ఉన్న పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతను ప్రోత్సహించేందుకు ప్రముఖులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. సత్యసాయి మోడల్ స్కూల్ నుండి గాంధీనగర్ సెంటర్ వరకు సుమారు కిలోమీటరు పొడవునా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత బాధ్యతాయుతమైన ప్లాస్టిక్ వాడకం పర్యావరణ పరిరక్షణ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై పర్యావరణ అనుకూల నినాదాలు సందేశాల ద్వారా స్థానిక సమాజాన్ని మరింతగా చైతన్యపరిచింది. పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమం కోసం పంచాయతీ ప్రతినిధులు, సామాజిక నాయకులు, ఐటీసీ అధికారులు అభివృద్ధి భాగస్వాములు ఒకచోట చేరి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కిషోర్ శివరామ్ నాయక్, వైస్ సర్పంచ్, ఎన్నికైన ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మండల పంచాయతీ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి, చెంగల్ రావు, డిప్యూటీ



జనరల్ మేనేజర్?హెచ్ఆర్, ఐటీసీ పీఎస్‌పీడీ, బీసీఎం, సీనియర్ ఆర్.జయప్రకాష్, ఐటిసి మిషన్ సునేహ్రా కల్ ప్రోగ్రామ్ మేనేజర్, వాష్ ఇన్‌స్టిట్యూట్, మైరాడా, బంధన్, ప్రథమ్, ఐజీడీ హ్యాండ్ ఇన్ హ్యాండ్ సంస్థల ప్రతినిధులు క్షేత్రస్థాయి బృందాలు కూడా పాల్గొన్నాయి.

# జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ఉద్యోగులతో సమానంగా షరతులు లేని క్యాష్ లెస్ హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటుగా జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూ(టీజేఎఫ్)143 ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విన్నప కార్యక్రమాన్ని శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని





ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు మంజూరు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జర్నలిస్టుల సంక్షేమ కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఒకవైపు చెబుతూనే సమస్యలు తీర్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు వట్టి కొండ రవి, సహాయ కార్యదర్శి కాగితపు వెంకటేశ్వరరావు, కృష్ణ గోవింద్, మోటమర్రి రామకృష్ణ, సీమకుర్తి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు చావా పాపారావు, కృష్ణారావు రమేష్, రమణ, తారక్, అశోక్, ప్రవీణ్, ఈశ్వర్ షబ్బీర్, శ్రీనివాస్, రాందాస్, జక్కంపూడి నరేష్ సత్య, శనగ లక్ష్మణ్, రహీం, స్వామి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఏర్పాటు

**రాష్ట్ర అధ్యక్షుడిగా మియాపురం శ్రీకాంత్ ఏకగ్రీవ ఎన్నిక**

హన్మకొండ,జ్యోతి ప్రభంజనం,అక్టోబర్ 02 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో సమావేశమై తెలంగాణ మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోగా, రాష్ట్ర అధ్యక్షుడిగా మియాపురం శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం రాష్ట్ర కమిటీలోని వివిధ పదవులకు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వేతన భద్రతతో పాటు ఉద్యోగ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయడమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని సమావేశంలో పేర్కొన్నారు. నూతన రాష్ట్ర కమిటీ వివరాలు:– రాష్ట్ర అధ్యక్షుడు: మియాపురం శ్రీకాంత్– ఉపాధ్యక్షురాలు: పి. గాయత్రి– కార్యదర్శులు: వరయోగుల నరేష్, ధరణికోట సంతోష్– కోశాధికారి: బేలా చరణ్ కుమార్– సహ కోశాధికారి: రంగు యుగేందర్– సంయుక్త కార్యదర్శులు: వి. మారుతి, సకినాల నాగరాజు, నాయకం గంగాధర్– వర్కింగ్ ప్రెసిడెంట్లు: ఎస్. మాధవి,



ఉస్మాన్ పాషా, పూజారి కిరణ్– అధికార ప్రతినిధి: తాత్తరి లింగనాథ్– ముఖ్య సలహాదారులు: బి. వెంకట రంగ నెహ్రూ, ఎం.డి. ఖాజా, నాగ కిరణ్ కుమార్– ఆర్గనైజింగ్ సెక్రటరీలు: ఆర్. ప్రశాంత్ బాబు, ఎన్. నరేష్– మీడియా కన్వీనర్లు: ఎం.డి. ఇబ్రహీం అలీ, వి. హరీ,ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, రాజేష్, మహేష్ కుమార్, క్రాంతి కుమార్, జగదీశ్వర్ రెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**